అడల్ట్స్ ఓన్లీ కథ

# ఫస్ట్‌నైట్ జడ్జ్

''పొద్దున్న మన పనిమనిషి రాజమ్మ వాళ్ళ ఫ్యామిలీ ఫంక్షన్ తాలూకు ఫోటోలు తెచ్చి చూపించింది. అవి చూస్తుంటే ఎంత సిగ్గనిపించిందో సుమండీ!'' నా ఎదుటే శారీ లోంచి నైటీలోకి తన ఒంపుసొంపుల్ని ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఉపోద్ఘాతం ఇచ్చింది వినీల. టచ్ చెయ్యకుండానే రెచ్చగొట్టి ఆనక ఏం ఎరగనట్టుండడం ఆమెగారికి వెన్నెలా ఐస్క్రీంతో పెట్టిన విద్య.

''అబ్బ! ఏంటోయ్ అంత స్పెషల్ ఫోటోలు. నాకు చూపించలేదే!'' ఏవేవో ఊహించుకుంటూ పులకించిపోతూ అన్నాను.

''రాజమ్మకి పిల్లలు పుట్టలేదని వాళ్ళాయన మరో దాన్ని కట్టుకున్నాట్ట. ఆ రెండో ఆవిడ కూతురి బారసాల ఫంక్షన్‌లో సవతులిద్దరూ భుజాల మీద చేతులు వేసుకుని ఫోటోలు దిగడాలు, వాళ్ళిద్దరి మధ్యా హీరోలా పోజిస్తూ ఆ ఉమ్మడి మొగుడూ... చూస్తుంటే ఎంత రోతనిపించిందో, పైగా ముగ్గురూ ఒకే ఇంట్లో కలిసి కాపురం చేస్తార్ట. సిగ్గు లేకుండా చెప్తోంది'' చివరి వాక్యం వినగానే ఒక్క క్షణం నా గుండెలయ తప్పినట్టై ''ఆహా! ఏం అదృష్టం!'' అననే అనేశాను అనుకోకుండానే.

అంతే! ''ఏంటీ అదృష్టమా! చెప్పుచ్చుకు కొట్టేవాళ్ళులేక!'' లుంబినీ పార్కులో బాంబులా పేలింది వినీల.

''అదేంటోయ్! పాపం రాజమ్మకి పిల్లలు పుట్టకపోతే వాడు మాత్రం ఏం చేస్తాడోయ్!'' నేను రాజమ్మ మొగుణ్ణి సపోర్టు చేయడంతో తారాజువ్వలా లేచింది వినీల.

''ఏం చేస్తాడా? వైద్యం చేయిస్తాడు. అంతేగానీ ఛాన్స్ దొరికింది కదా అని వేరే దాన్ని చేసేస్కోవడమేనా! చేసుకుంటే మాత్రం మొదటి భార్యకి విడాకులివ్వకుండా ఇద్దరితోనూ కులకమని ఏ చట్టం చెప్పింది? ఆ లెక్కన మనకీ పిల్లలేరుగా, మీరు కూడా ఎవతినైనా తెచ్చుకుని కులకండి. అదృష్టం అని మురిసిపోతున్నారుగా'' ఉరుమురిమి మంగళం మీద పడ్డట్టు మధ్యలో నన్ను దులిపేస్తోంది వినీల.

అనవసరంగా వాళ్ళని సపోర్ట్ చేసి నేను సూప్‌లో పడ్డానన్న జ్ఞానోదయం అప్పటికైంది ''అబ్బ! నేనన్నది వాడి అదృష్టం అని కాదోయ్! పిల్లలు పుట్టకపోయినా రాజమ్మని వొదిలైలేదు. ఆమె అదృష్టం అని!'' కవర్ చేస్కోబోయేను లౌక్యంగా.


''మాట మార్చకండి, మీ మగబుద్ధులే అంత'' అంటూ బెడ్ మీద ఓ మూలకి దూరిపోయి మూడంకె వేసేసింది వినీల. ఏ టైమ్‌లో ఏది వాగకూడదో ఆ టైంలో అదే వాగి చిక్కుల్లో పడడం నా జాతక లక్షణం.

''అబ్బ! వినీలా! వాళ్ళకీ మనకీ పోలికా! మనకింకా పెళ్ళయి సంవత్సరం నిండలేదు. అప్పుడే గొడ్రాల్లా ఫీలయితే ఎలాగోయ్! ఐనా రంభలాంటి నువ్వుండగా వేరే ఆడదాని మొహం ఎందుకు చూస్తాను చెప్పు'' అంటూ ఆమె వెనకజేరి అనునయించబోయేను.

''అవునవును. ముఖం ఎందుకు చూస్తారు? మీరు చూసే పార్టులు వేరే ఉంటాయి'' నా చెయ్యి విసిరికొడ్తూ విసురు విసిరింది వినీల.

''ఏదో జోక్‌గా అన్నాలే. సారీ చెప్తున్నాగా!'' అన్న నా సారీల్ని కట్టి విడిచిన శారీల్లా తుంగలో తొక్కింది వినీల.

ఇలాంటి టాపిక్‌లోనే గతంలో ఓసారి మాటా మాటా వచ్చి, వారం రోజులపాటు దాంపత్యంలోంచి 'దాం' తీసేసి నాకు 'పత్యం' పెట్టేసి ఏడిపించిన ఘటం వినీల. ఆ చేదు అనుభవం గుర్తొచ్చి కంగారు పుట్టి కాళ్ళు వణికేయి నాకు. మళ్ళీ ఆ కరువు రోజులు పునరావృతమ



డా. పేరాల శ్రవణ్ కుమార్

య్యేలా ఉన్నాయ్. రతీదేవిలాంటి సతి 'పక్క' నుండగా యతిలా గడపవలసి రావడం కంటే కోడెవయసులో ఉన్న పతికి వేరే శిక్ష ఏం ఉంటుంది! ఎత్తైన ఇసుక తిన్నెలకి ఆకాశపు రంగు పులిమినట్టు లైట్ బ్లూ నైటీలోంచి సిల్కీగా రెచ్చగొడ్తున్న ఆమె నితంబ సీమని తడిమే అదృష్టం ఈరోజుకి లేదనుకుంటేనే మహా బెంగగా ఉంది.

''అబ్బ! ఫిగరున్న ఆడవాళ్ళతో ఇదే గొడవ. ఎటు తిరిగినా ఏదో ఒక అందం కవ్విస్తూనే ఉంటుంది. అర్థం చేసుకోరూ!'' నిందాస్తుతి చేస్తూ నైస్‌గా ఆమె నడుము ముడత మీద వేసిన నా చేతిని ఫోర్స్‌గా విదిలించి కొట్టిన తీరు చూస్తేనే అర్థమైపోతూంది వారం పత్యం గ్యారంటీ అని! ఏదో చేసి



సాధ్యమైనంత త్వరలో ఈమొగారి అలకకి ఫుల్‌స్టాప్ పెట్టించి రంగంలోకి దూకించాలి. కనీసం ఇవాళ కాకపోతే రేపైనా! ఎలా? ఎలా? తీవ్రవాదిలా తీవ్రంగా ఆలోచిస్తున్న నాకు అనుకోకుండా ఫ్లాష్‌లా వెలిగింది. రేపు 'ఆ' తారీఖు అన్న ఆలోచన. అంతే నా ముఖంలో డజను కంపెనీ చిచ్చుబుడ్లు ఒక్కసారే వెలిగేయి.

'దొరికేవులే పిట్టా! రేపు చూస్కో నిన్నెలా బెడ్‌మీదకి రప్పించుకుంటానో!' అని నవ్వుకుంటూ హ్యాపీగా ఆ పూటకి బజ్జున్నాను.

మర్నాడు- లేత సూర్యకిరణాలు మన్మథబాణాల్లా చురుక్కుమంటూ నిద్రలేపాయి. ప్రతీ ఏటా పెళ్ళిరోజులాగే 'శోభనం రోజు'ని కూడా జరుపుకోవాలని క్రిందటేడు మా శోభనం నాడే నా శ్రీమతి ప్రమేయం లేకుండానే ఓ చిలిపి నిర్ణయం తీసేస్కున్నాను. నేడే ఆ రోజు. ఎటొచ్చీ మిసెస్‌ని కన్విన్స్ చెయ్యడం (అదీ ఈ అలక టైంలో) అంత ఈజీ కాకపోయినా దానికో బ్రహ్మాండమైన ప్లాన్ రాత్రే వేసేశాను.

నా పక్కనే పెదవులు బిగించి నిద్రపోతున్న శ్రీమతి మీద సుతారంగా వాలి, లేత అరటి పువ్వులాంటి ఆ భుజాల్ని ఒడిసి పట్టుకుని ఆమె చెర్రీ పెదవుల్ని నా పెదవుల్తో గాఢంగా అదిమేను.

''అబ్బ! ఏంటి మోటు సరసం! పొద్దున్నే ఇలాంటి పాచి ముద్దులంటే నాకసయ్యం'' నన్ను పక్కకి నెట్టేస్తూ రాత్రి అలక సీన్‌ని కంటిన్యూ చెయ్యబోయింది వినీల.

ఆమె ఆవేశం పక్కనపెట్టి ఆలోచనలో పడింది. ''మన మ్యారేజ్‌డే అయిపోయి రెండు వారాలైంది. మన బర్త్‌డేలు ఇప్పట్లో లేవు. ఇంకా ఏం డే? పాచి ముద్దులడేనా?'' చిరాకు నుంచి చిరుకోపానికి దిగివస్తూ అందామె.

''సరే... చిన్న క్లూ....యాక్చువల్‌గా అది డే కాదు. నైటు. రాత్రి చేసుకునే పండగ''

''దీపావళా! ఇప్పుడేం దీపావళి అయినా!'' తల గోక్కుంది వినీల.

''దీపావళి కాదుగాని శివరాత్రిలాంటిదనుకో. రాత్రంతా జాగారం చేసే పండగ'' చిలిపిగా కన్నుగీటుతూ అన్నాను. ఆమెలో ఏదో చిన్న అనుమానం.

''ఏదేదో ఊహించుకోకండి. నిన్న మీరు వాగిన వాగుడుకి వారం రోజులు మీకు పస్తు ఖాయం'' ఆల్రెడీ శిక్ష వేసేసిన జడ్జీలా కరాఖండిగా చెప్పేసింది.

నేను తొణక్కుండా బెణక్కుండా చిద్విలాసంగా నవ్వేను.

''సరే! చెప్తున్నా. సరిగ్గా సంవత్సరం క్రితం ఈ రోజే, రాత్రి పన్నెండు గంటలా పది నిమిషాలకి దివ్యమైన శోభన ముహూర్తం అంటూ మీ ఘనత వహించిన తాతయ్యలుంగారు ముహూర్తం పెట్టిన శోభనం రోజు ఈ రోజు. అనగా మన ఫస్ట్ నైట్ డే'' అంటూ ఝలక్ ఇచ్చేను.

''ఇది మరీ విడ్డూరం'' వినీల బెడ్ మీద బాసింపట్టు వేస్కుని కూర్చుంటూ కళ్ళింత చేస్కుని అంది ''మేరేజ్‌డేలు చేస్కుంటారు గానీ, ఫస్ట్‌నైట్‌డేలు ఎవరూ చేస్కోరు. వాత పెట్టేవాళ్ళేక!'' కోపంగా బెడ్ దిగబోతున్న వినీలని రెక్కపుచ్చుకు ఆపేను.

## నిఖిత తెలుగు పాండిత్యం

భాష తెలియనప్పుడు మన చుట్టూ వున్నవాళ్లు ఏం మాట్లాడుకుంటున్నారో అనే ఆసక్తి ఎవరికైనా వుంటుంది. నిఖితకి ఈ ఆసక్తి కాస్త ఎక్కువేనట. అందుకనే తెలుగు సినిమాల్లో నటిస్తున్నప్పటి నుంచీ యూనిట్ వాళ్లు ఏం మాట్లాడుకున్నా ఆ మాటకి అర్థం ఏంటి? ఈ మాటకి మీనింగేంటి? అంటూ తెగ విసిగిస్తుందిట నిఖిత. అయితే ఇలా మరీ విసిగించడం బాలేదు అనుకుందేమో, ఈమధ్య ఇంగ్లీషు టూ తెలుగు డిక్షనరీలు లాంటివి చాలా కొనుక్కుందిట. వాటి సాయంతో తన తెలుగు భాషా పాండిత్యాన్ని తెగ పెంచుకునే ప్రయత్నాల్లో వుందిట.

''రాత్రంతా పస్తు పడుకోబెట్టావు చాలదా దేవీ! ఐనా ఇలాంటి పాచి ముద్దుల్తో, నిద్రలేపేమా అంటే ఏంటి విశేషం అని అడగవేం! ఇవాళ ఏం 'డే'నో చెప్పుకో చూద్దాం!'' గడుసుగా అడిగేను.

''సరే నీ ఇష్టం. వెళ్లే ముందు ఆరోజు మనిద్దర్నీ గదిలోకి పంపేముందు, మీ తాతయ్యగారేం చెప్పేరో ఒక్కసారి గుర్తు చేస్తాను. తరువాత నీ ఇష్టం'' నా పాచిక పారేలా ఉంది. ఆమె కూర్చుంది.

''మనకి పిల్లలు పుట్టేదాకా ప్రతి ఏటా అదే ముహూర్తంలో శోభనం రోజు చేస్కోవాలనీ, అలా

చేస్కోకపోతే సంతానయోగం ఉండదనీ చెప్పలేదూ మీ తాతయ్య?'' ఆమె కళ్ళలోకి చూస్తూ రెట్టించాను.

''అమ్మో! తాతయ్య అలా చెప్పేరా! ఐతే తప్పుతుందా. అలాగే చేస్కుందాం'' భయం భయంగా ఒప్పుకుంది వినీల. సకలశాస్త్రాలూ చదివిన తాతయ్య మాటంటే తనకి మహా గురి. నా గురి తప్పలేదు. గుంభనంగా నవ్వుకుంటూ ఆమె అలకని బ్రేక్ చేసిన సంబరంలో ఆమెను ఆర్తిగా హత్తుకోబోతూండగా నక్షత్రకుడిలా మోగింది బెడ్ పక్కనే ఉన్న వినీల సెల్.

అది రాజమ్మ చేసిన కాల్. గట్టిగా మాట్లాడ్తుండడంతో నాకు విషయం అర్థమౌతోంది.

''ఇయాల నా మేరేజిడే అండి అమ్మగోరూ. బహుమానంగా ఈ సెల్ కొనిచ్చేడు మా సచ్చినోడు'' మురిసిపోతూ చెప్తోంది రాజమ్మ.

''అబ్బో! నీక్కూడా మ్యారేజ్ డేలూ సెల్‌ఫోను గిఫ్టులూనటే!'' ఎగతాళిగా నవ్వింది వినీల.

నా మనసెందుకో చివుక్కుమంది. పనిమనిషైతే ఏం? సెల్‌ఫోన్ ఉండకూడదా? మేరేజ్ డే రాకూడదా?

''ఏదోలెండమ్మా. ఆ సచ్చినోడికి రెండు మ్యారేజిడేలు. నాకు ఒక్కటే కదమ్మా'' అమాయకంగా అంటోంది రాజమ్మ.

''సర్లేగానీ విషయమేంటో చెప్పు'' కీడు శంకిస్తూ అంది వినీల.

''ఏం లేదమ్మా! ఇయాల మాఁవిద్దరం సరదాగా ఊళ్ళో తిరిగి సినిమా సూస్కొని ఏ రేత్తిరికో గుడిసెకి సేరుకుంటాం. అందుకే ఇయాల నాకు సెలవియ్యమ్మా?'' అర్థింపుగా అంటోంది రాజమ్మ.

'అమ్మబాబోయ్. ఇంటెడు చాకిరీ తన్నొక్కర్తే చేస్కోవాలా?' నెత్తిన పిడుగు పడినట్టైంది వినీలకి.

అప్పటికీ లౌక్యంగా అంది ''ఎందుకే సినిమాలూ, హోటళ్ళూ అంటూ ఖర్చు. నేనే స్వీటూ హాటూ చేసిస్తాను. పట్టుకుపో. కావాలంటే రాత్రికి ఏ సిన్మాకో వెళ్దురుగానీ'' రాజమ్మని ఒప్పించే పనిలో పడింది వినీల.

నా మనసు మళ్ళీ చివుక్కుమంది. మన పనికోసం ఆమె పెళ్ళిరోజు కుదించడం స్వార్థం కాదూ! తనేమన్నా డబ్బులడిగిందా దస్కుమడిగిందా! ఒక్క రోజు సెలవేగా అడిగింది!

రాజమ్మ కూడా ఏదో చెప్తోంది. ''లేదులేమ్మా! ఇయాల పనిలోకెళ్తే ఆడు ఊరుకోడు. ఓపాలి ఇలాగే ఏట్లైనాదంటే...''

''ఓసి పిచ్చిమొహమా- సెల్‌లో అలా వాగేస్తున్నావు. డబ్బులైపోతాయ్'' వినీల వారించబోయింది.

''నేనేం అంత ఎర్రిదాన్ని కాదులేమ్మా. నాదీ మీనాగే టాటా ఫోనే. టాటా టూ టాటా ఫ్రీ అంటగదమ్మా! ఉంటానమ్మా!'' అంటూ కట్ చేసింది.

'అందుకేనా తల్లీ ఫోన్ చేసి మరీ ఫ్రీగా టాటా చెప్పేశావ్' ఉసూరంది వినీల.

''ఏంటటా!'' అర్థం కానట్టడిగేను.

''ఏముందీ! ఆ మహాతల్లి మ్యారేజ్ డే అట! సెలవుట. పనిమనుషులక్కూడా ఏంటో పెళ్ళిరోజులూ, సెల్‌ఫోన్లూ...'' గొణుక్కుంది విసుగ్గా.

నేనిక ఆగలేకపోయేను. చెప్పేనుగా జాలిక ఎక్కువ మనీ!

''అదేంటోయ్ అలా అంటావ్! అది మాత్రం మనిషికాదూ! దానికి మాత్రం మ్యారేజ్ డే చేస్కోవాలని ఉండదూ!'' అనేసి నాలిక్కరుచుకున్నాను.

అప్పటికే డామేజ్ జరిగిపోయింది.

''ఏంటీ! పెళ్ళాం మీదకంటే పనిమనిషిమీద సింపతీ పెరిగిపోతోంది! ఒక్కర్తినీ ఇంటెడు చాకిరీ చెయ్యడం అంటే ఏంటనుకున్నారు? ఇదేం మీ ఆఫీసు పననుకున్నారా! ఏసీ గదుల్లో కూర్చుని గప్పాలు కొట్టడం అనుకున్నారా?'' ఎరుపుగా థౌజండ్ వాలా టపాకాయల జడ పేలుతూనే ఉంది.

అజాగ్రత్తగా ఆడుకుంటూ బోరుబావిలో పడిపోయిన బాలుడిలా దీనంగా మొహంపెట్టి వినీల కేసి చూస్తూ ''సారీనోయ్! నేనన్నదీ...'' అంటూ నసుగ


ఆయుర్వేద రంగానికే తలమానికం డా॥ రావూస్ హెర్బల్ ఫార్మా వారి
కేశాల అన్ని సమస్యలకు విశిష్టమైన ఉత్పత్తులు

కేశాలకు ఇన్సూరెన్సా! మరింకేం కావాలి?
ఆయుర్వేద విశిష్ట వన మూలికలతో శాస్త్రీయ పద్ధతిలో కొబ్బరినూనెతో మేళవించి, అందరికీ సరిపడే విధముగా రూపొందించబడిన ఆయుర్వేద తలనూనె. ఏ రకమైన దుష్ఫలితాలు కలిగించదు.
డా॥ రావూస్
కేశోవిన్
ఆయుర్వేదిక్ హెర్బల్ హెయిర్ టానిక్
* చుండ్రు, జుట్టు రాలుట, తెల్లబడుట మరియు తలను చల్లబరచుటయే కాక తరచుగా వచ్చే తలనొప్పులను నివారించుటలో సహాయపడును.
* నల్లని ఒత్తైన శిరోజాల ఎదుగుదలతో...
* ఆనందమయ జీవనాన్ని ఆస్వాదించగలరు.
కేశోవిన్ తోడుంటే - ప్రతి హృదయం నిశ్చింతే...



KESHOVIN KOOL KOOL
తక్షణమే చల్లదనాన్ని కలుగచేస్తుంది

KESHOVIN-A Oil
పేను కొరుకుడు సమస్యను అరికట్టును.

KESHOVIN-L Oil
పేల నివారణకు క్షేమమైన, దుర్గుణాలు లేని దివ్యమైన ఆయుర్వేద తైలం

KESHOVIN Capsules
వెంట్రుక మొదళ్ళను ఉత్తేజపరుస్తూ ఒత్తయిన కురుల ఎదుగుదలకుతోడ్పడును.

DAN-F Oil
చుండ్రు సమస్య నివారణలో ఏ దుష్ఫలితాలను కలిగించక సత్వర ఫలితమివ్వడమే కాక తలమీద పుండ్లను మాన్పివేయును.

వివరాలకు సంప్రదించండి : 9989182777, 0866-6532116
DR. RAO'S HERBAL PHARMA Pvt. Ltd.

Founder Chairman: Brihatrayeeratna,
Late. Dr. NAMBURI HANUMANTHA RAO, L.I.M.
Production Superviser Dr.N.SYAMALA RAO, Specialist for all chronic diseases
Ph : 0866-2576004, Cell: 98494 74065

Technical Director : Dr. N.B. VENU GOPALA RAO M.D. Ayurveda
Speciality in Diabetic Foot Ulcer, CHYAVANA AYURVEDIC CENTRE,
Dornakal Rd, VIJAYAWADA-2. Cell : 9392113356.

బోయేను.

''కవరింగులొద్దు'' విలన్ లెవెల్లో బెదిరిస్తూ తీర్పు చెప్పేసింది వినీల.

''ఇవాళ సెకెండ్ సాటర్డే హాలిడేనే కదా మీకు! ఇంటిపని, వంటపనీ అంతా మీరే చెయ్యండి. అప్పుడు తెలిసొస్తుంది నా బాధ! అంత జాలిగా ఉందిగా మీకు!''

గొంతులో పచ్చివెలక్కాయ పడ్డ ఫీలింగ్‌ని గొంతులోనే దాచుకుంటూ...

''దాన్దేముందోయ్! మన పని మనం చేస్కుంటే తప్పేంటీ!'' అన్నాను బింకంగా.

''మనం కాదు మీరు'' కరెక్టు చేసింది వినీల.

''ఓకే ఓకే!'' అంటూ పన్లో దూకేనుగానీ వాగ్దానం చేసినంత సింపుల్‌గా ఏం లేదు శ్రమదానం.

బెడ్‌రూములూ, హాలూ, వరండా జాగ్రత్తగా ఊడ్చి తడిగుడ్డ పెట్టేసరికి ఆ అలుకుగుడ్డలాగే తయారైంది నా మొహం. ఇక నడుము సంగతి చెప్పక్కర్లా.

''అంట్లన్నీ అలాగే ఉన్నాయ్! ఆకలేస్తోందండీ!'' అసహనంగా వినీల వాయిస్ వినబడ్తోంది హాల్లోంచి.

''ఇదిగో ఐపోయింది'' అంటూ హడావుడిగా అంట్లన్నీ తోమేసి చేతికొచ్చినట్టు ఉప్మా తిప్పేసి ప్లేట్లల్లో సర్దేసరికి తలప్రాణం టెయిల్‌కొచ్చింది నాకు.


''ఏమండోయ్ శ్రీవారూ! పాపం అలిసిపోతున్నారుగా! ఈ పూటకి బెండకాయ కూరా, సాంబారూ చెయ్యండి చాలు'' లిబరల్ ఎగ్జామినర్‌లా కన్సెషన్ ఇచ్చింది వినీల, టిఫిన్ తినేసి చెయ్యి కడుక్కుంటూ.

''ఓ! అలాగే!'' అంటూ బెండకాయల్ని కసిగా తరుగుతుంటే నా వేలు తెగి రక్తం చిమ్మింది.

''నేను తరగమన్నది లేడీస్ ఫింగర్స్! జంట్స్ ఫింగర్స్ కాదు!'' అంటూ గాయం మీద స్పిరిట్ అద్దినట్టున్న ఆమె జోకులకి ఒళ్లు మండినా 'ఫస్ట్ నైట్ డే'ని తలుచుకుని తమాయించుకోక తప్పింది కాదు. క్షతగాత్రుడిలా వంటకానిచ్చి వినీలతో కలిసి భోజనం చేసి ఓ అరగంట అలా కునుకు తీశానో లేదో లీలగా దూరం నుంచి వినీల కేకలు.

''లేవండీ! బోల్డు పనులున్నాయ్. చాకలి మానేశాక రాజమ్మనే కదా బట్టలు ఉతకడానికి పెట్టుకున్నాం. నాల్రోజుల్నించి రేపు మాపు అని మోపు చేసి పెట్టింది. పాపం ఇవాళ దాని మ్యారేజ్‌డే కదా! కాస్త ఓపిక చేస్కుని ఆ బండెడు బట్టలూ ఉతికెయ్యండి!'' జాలి నటిస్తూ అంటించింది వినీల.

'రాజమ్మా. ఎంతపని చేశావ్. ఇన్ని బట్టలూ పేరబెట్టి నా పేర బెట్టేవా! శివశివా! 




ఇంకెప్పుడూ పనిమనుషుల్ని సపోర్ట్ చేస్తూ మాట్లాడకూడదు' ఏ వందోసారో నిట్టూరుస్తూ అనుకున్నాను. బట్టలన్నీ ఉతికి ఆరేసేసరికి రాముడు విరిచిన శివధనస్సులా అయింది నా నడుము.

ఆ రాత్రి...

శోభనం డే సందర్భంగా వినీల స్పెషల్‌గా తీస్కున్న శ్రద్ధవల్ల బెడ్‌రూం శోభనం గది సోయగాల్ని సంతరించుకుంది. నెమలికంఠం రంగు బెడ్ స్ప్రెడ్ మీద అల్లిబిల్లిగా చల్లిన గులాబి రేకులు.. పాలమీగడలాంటి శోభనం చీరెలో మల్లెల పరిమళాల్తో వెన్నెలభామలా వెలుగులీనుతూ వినీల!



ఇన్ని పనుల తర్వాత ఇప్పుడు 'ఆ' పనా! నీరసంగా మూలిగాను నేను. మూడ్‌తో ఉన్న భార్యని బెడ్‌మీద చూసి భయపడడం నా లైఫ్‌లో ఫస్ట్ టైమ్.

''ఏదో సర్దాగా అన్నానోయ్! శోభనం రోజు ప్రతి యేటా జరుపుకోవాలని తాతయ్య చెప్పనూలేదు మనం విననూ లేదు'' నిటారుగా నిలబడడానికి ప్రయాస పడ్తూ అన్నాను. అబద్ధం చెప్పి ఆమెని రంగంలోకి దించాలని ప్లాన్ వేసిన నేను ఇప్పుడు నిజం చెప్పి తప్పించుకోవాల్సిన పరిస్థితిలో పడ్డాను.

''అబ్బ! ఆశ! ఇలా అబద్ధాలాడి ఆ పవిత్రాచారాన్ని జరుపుకోకుండా చేసి, తీరా పిల్లలు పుట్టకపోతే రెండో పెళ్ళి చేస్కోవాలనా! అదేం కుదరదు. రండి!'' చిన్నపిల్లలా మారాంచేస్తూ సరసం మొదలెట్టేసిన వినీలకేసి బెంబేలుగా చూస్తూ అలాగే బెడ్‌మీద అడ్డంగా వాలి మగత నిద్రలోకి జారుకున్నాను.

## హాలీవుడ్‌లో శ్రియ

**'శివాజీ'తో సరికొత్త క్రేజ్‌ని సాధించిన శ్రియకి ఇప్పుడు ఇంగ్లీషు చిత్రంలో నటించే అవకాశం వచ్చి పడింది. హాలీవుడ్ సినిమాలు తీసే మన భారతీయ నిర్మాత అశోక్ అమృత్‌రాజ్ తీయబోయే కొత్త ఇంగ్లీషు సినిమాలో ప్రియాంకా చోప్రాని హీరోయిన్‌గా తీసుకుందామని భావించారట. కానీ ఆమెకి కాల్‌షీట్స్ సమస్య రావడంతో ఇంకెవరా? అని హీరోయిన్ కోసం అన్వేషిస్తున్న నిర్మాతకి శ్రియ బాగా నచ్చడంతో ఆమెని అడిగాడట. అంతే శ్రియ ఆనందంతో ఆ ఆఫర్‌ని అంగీకరించిందట.**

అర్ధరాత్రివేళ.

సరిగ్గా పన్నెండు గంటల పది నిమిషాలకి, సన్నజాజుల పరిమళమేదో ముక్కుపుటాలకి తాకగా కళ్ళు తెరిచాను. మూడు గంటల సుఖనిద్ర తర్వాత నొప్పులు తగ్గి హాయనిపించింది. మెత్తని బరువేదో నాపైన నిలువెల్లా హత్తుకుంటుంటే పూర్తిగా కళ్ళు తెరిచిన నేను ఆశ్చర్యానందాల్లో ఉక్కిరి బిక్కిరైపోయేను.

''పొద్దుటి నుంచీ 'ఆడపని' చేసి అలిసిపోయారుగా! ఇక్కడ కూడా 'ఆడపనే' మీకు'' గుసగుసగా అంటూ నేను ఎన్నాళ్ళుగానో కోరుకుంటున్న భంగిమలోని పులకింతల్ని అయాచితంగా ఆమె అందిస్తూంటే అపార పారవశ్యంలో మూలిగేను.

☆